తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
14 ఫిబ్రవరి 2025
సంపుటి : 235
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




# తరంగాలు

## రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

**94949 23460**



ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శుక్రవారం

14 ఫిబ్రవరి 2025

సంపుటి : 235

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




# పదో తరగతి పరీక్షల్లో కీలకమార్పు

- విద్యార్థులకు అవగాహన కల్పించాలని విద్యాశాఖ సూచన
- మార్చి 6 నుంచి మార్చి 15వ తేదీ ప్రీఫైనల్...
- మార్చి 21 నుంచి ఏప్రీల్ 4 వరకు పబ్లిక్ పరీక్షలు

**హైదరాబాద్‌తరంగాలు**

తెలంగాణ రాష్ట్రంలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి వార్షిక పరీక్షల్లో కీలక మార్పు తీసుకురానున్నారు. పబ్లిక్ పరీక్షల్లో ఓఎంఆర్ పత్రంలో వివరాలను నింపడం నుంచి తదితర అంశాలను

-మిగతా 2 లో




# అమెరికా చేరుకున్న ప్రధాని మోడీ

- రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా తదితరుల స్వాగతం
- ద్వైపాక్షిక సంబంధాలపై ట్రంప్‌తో చర్చలు
- ఎలన్‌మస్క్‌తోనూ చర్చించే ఛాన్స్
- చారిత్రక బ్లైయిర్ హౌజ్‌లో మోడీకి బస

**వాషింగ్టన్,తరంగాలు**

అమెరికాలో రెండు రోజుల పర్యటన కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వాషింగ్టన్‌కు చేరుకున్నారు. అమెరికాలోని భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా, ఇతర అధికారులు ప్రధాని మోదీని విమానాశ్రయంలో స్వాగతించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

-మిగతా 2 లో



# 19న బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

- కేసీఆర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు
- ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించే అవకాశం

**హైదరాబాద్,**

ఈ నెల 19న భారత రాష్ట్ర సమితి విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరుగనున్నది. తెలంగాణ భవన్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశాశం జరుగనుంది. త్వరలోనే పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుక జరుగనున్నది. ఈ క్రమంలో నే విస్తృత స్థాయి కార్యవర్గాన్ని సమావేశ పరచాలని కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు భేటీ నిర్వాహణకు సంబంధించి పార్టీ కార్యవర్గ

-మిగతా 2 లో



# సాంకేతిక రంగంలో సత్తాచాటాలి

**500 ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్య**



- మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు ఉపాధి..
- 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్య
- మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించడం గర్వంగా ఉంది
- మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని అవకాశాలు : సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్,తరంగాలు**

యువత సాంకేతికరంగంలో తమ సత్తాను చాటాలని, అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయని తెలంగాణ

-మిగతా 2 లో

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

- కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం



**న్యూఢిల్లీ,**

బీజేపీ పాలిత రాష్ట్రం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. సీఎం బీరేన్ సింగ్ రాజీనామా చెయ్యడంతో

-మిగతా 2 లో



# బీఆర్ఎస్ పాలనలో యువతను మత్తులో ముంచారు

- క్యాసినో జూదానికి కేంద్రంగా చేశారు
- కేటీఆర్, సంతోష్ కనుసన్నల్లో ఫామ్‌హౌజ్ దందాలు
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపణలు

**హైదరాబాద్,**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫాంహౌజ్ కోళ్ళపందాల ఘటన దుమారం రేగుతోంది. బీఆర్ఎస్ హయాంలో కేటీఆర్, సంతోష్ కనుసన్న ల్లోనే పోచంపల్లి ఫాంహౌజ్ దందా నడిచిందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణలో యువతను మత్తు లో ముంచారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని క్యాసినో హబ్ గా కేటీఆర్ మార్చారని విమర్శించారు. బీఆర్ ఎస్ హయాంలో రాష్ట్రంలో రాక్షసపాలన సాగింది. కేటీఆర్ డ్రగ్స్ తో తెలంగాణను నాశనం చేశారు.. బినామీలకు క్యాసినో, కోళ్ల పందాలు అప్పగించారని అన్నారు.

-మిగతా 2 లో

# పార్లమెంట్ ముందుకు కొత్త ఐటీ చట్టం

- నిరసలన మధ్యే ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్
- విపక్షాల వాకౌట్...లోక్‌సభ మార్చి 10కి వాయిదా

**న్యూఢిల్లీ,తరంగాలు**

ప్రస్తుతం అమలులో ఉన్న దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకురానుంది. దీనిలో భాగంగా ఆదాయపు పన్ను (ఐటీ) నూతన బిల్లు పార్లమెంటు ముందుకు వచ్చింది. విపక్షాల నిరసనల మధ్యే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బిల్లును లోక్‌సభలో

-మిగతా 2 లో



# బీసీ జాబితాలో ముస్లింలను చేరిస్తే ఊరుకోం

- మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే
- కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్

**స్థానిక ఎన్నికలు నిర్వహించలేని దద్దమ్మ రేవంత్**

**హైదరాబాద్,తరంగాలు**

మతపరమైన రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేకమని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమా జాబితాలో ముస్లింలను చేరిస్తే ఆమోదించే ప్రసక్తే లేదని అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రంపై నెట్టాలనుకోవడం మూర్ఖత్వమని విమర్శ రిజర్వేషన్లు అమలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ కు లేదనేది తేట తెల్లమైందన్నారు. బిసిల్లో ముస్ల చేర్చడం వల్ల బిసిలకు రిజర్వేషన్లు తగ్గుతాయని చెప్పారు. బిసిలకు కాంగ్రెస్ మరింత అన్యాయం చేస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే బిసి జాబితా నుంచి ముస్లింలను తొలగించాలని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్

-మిగతా 2 లో



తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# పదో తరగతి పరీక్షల్లో కీలకమార్పు

(మొదటి తరువాయి)

కొత్తగా చేర్చనున్నారు. దీనిపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షల్లోనే నమూనా ఓఎంఆర్ పత్రాలను అందించాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తోంది. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రీ ఫైనల్ పరీక్షలు మార్చి 6 నుంచి మార్చి 15వ తేదీ వరకు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఈ పరీక్షల్లో టెన్త్ విద్యార్థులందరికీ ఓఎంఆర్ పత్రాలను అందించనున్నారు. విద్యార్థులకు అందించే ఈ ఓఎమ్ఆర్ పత్రాల్లో ప్రతి విద్యార్థి తనకు ఇచ్చిన ఆన్సర్ బుక్‌లెట్ సంఖ్యను రాయాల్సి ఉంటుంది. అలాగే దానిపై సంతకం కూడా చేయాలి. విద్యార్థికి సంబంధించిన ఇతర వివరాలు కూడా అందులో ముందుగానే ముద్రించి ఉంటాయి. వాటిని విద్యార్థులు సరిచూసుకోవాలి. వివరాల్లో తప్పులున్నా.. ఆ ఓఎంఆర్ తనది కాకపోయినా.. విద్యార్థులు వెంటనే ఇన్విజిలేటర్‌కు చెప్పాల్సి ఉంటుంది. అలాగే వారిచ్చే ఇతర నామినల్ రోల్ పత్రంలో సరైన వివరాలను రాయాల్సి ఉంటుంది. ఇక ఈ పరీక్షలు ముగిసిన తర్వాత మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల్లో ప్రతిరోజూ ఓఎంఆర్ పత్రాలను విద్యార్థులకు అందిస్తారు. నేరుగా పబ్లిక్ పరీక్షల్లో ఓఎంఆర్ పత్రాలను ఇవ్వడం వల్ల విద్యార్థులు అయోమయానికి గురయ్యే అవకాశం ఉంది. అందువల్ల కొందరు విద్యార్థులు తప్పులు చేసే అవకాశం ఉంది. మరికొందరికి సమయం వృథా అయ్యే ఛాన్స్ ఉంది. దీన్ని నివారించేందుకు ప్రీ ఫైనల్ పరీక్షల్లో నమూనా ఓఎంఆర్ పత్రాలను ఇవ్వాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తోంది. దీనివల్ల విద్యార్థులకు కొంత సాధన అవుతుందని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు ఈవీ నరసింహారెడ్డి పేర్కొన్నారు. అలాగే గత ఏడాది వరకు 4 పేజీల మెయిన్ బుక్‌లెట్ తొలుత జారీ చేసి.. అది సరిపోకపోతే అదనపు షీట్లను ఇచ్చేవారు. దీంతో అదనపు షీట్ల సంఖ్యను కూడా ఓఎంఆర్ పత్రంపై రాసేవారు. అయితే ఈసారి మాత్రం ఇంటర్మీడియట్ తరహాలో 24 పేజీల బుక్‌లెట్‌ను పదో తరగతి విద్యార్థులకు కూడా ఇస్తున్నారు. దీనివల్ల బుక్‌లెట్‌పై అదనపు పత్రాల సంఖ్య రాయవల్సిన అవసరం ఉండదు. ఇలాంటి మార్పులన్నింటి దృష్ట్యా ప్రీ ఫైనల్ పరీక్షల్లో నమూనా ఓఎంఆర్ పత్రాలను అందించాలని విద్యాశాఖ భావిస్తుంది.

# అమెరికా చేరుకున్న ప్రధాని మోడీ

(మొదటి తరువాయి)



రెండు రోజుల పర్యటన కోసం గురువారం అమెరికాకు చేరుకున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానం మేరకు ఆయన అమెరికా పర్యటన చేపట్టారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'డొనాల్డ్ ట్రంప్‌ను కలవడానికి, భారతదేశం-యుఎస్ఎ సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని నిర్మించడానికి ఎదురుచూస్తున్నాను. మన దేశాలు, మన ప్రజల ప్రయోజనం కోసం మెరుగైన భవిష్యత్తు కోసం కలిసి పనిచేస్తూనే ఉంటాయి' అని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం తెల్లవారు జామున అమెరికాకు చేరుకున్నారు. ఫ్రాన్స్‌లో తన రెండు రోజుల పర్యటనను ముగించిన తర్వాత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలవడానికి. వారు ప్రతినిధి స్థాయి ఫార్మాట్లలో ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహిస్తారు. గురువారం వాషింగ్టన్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో జరిగే సమావేశానికి ముందు మోడీ అదనపు సుంకాల కోతలకు సిద్ధమవుతున్నారు. ఇది భారతదేశానికి అమెరికన్ ఎగుమతులను పెంచవచ్చు. అధ్యక్షుడు ట్రంప్, డోజ్ అధిపతి ఎలాన్ మస్క్‌తో భేటీ కానున్నారు. ఈ సందర్భంగా మోదీకి భారత సంతతి వారు ఘనంగా స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ప్రపంచంలోనే అత్యంత ప్రత్యేకమైన అతిథి గృహంలో బస చేస్తున్నారు. 1651 పెన్సిల్వేనియా అవెన్యూలోని బ్లెయిర్ హౌస్ ఆయనకు ఆతిథ్యం ఇస్తోంది. ఈ భవనం శ్వేత సౌధానికి ఎదురుగా ఉండటం దీని విశేషం. అమెరికాలో పర్యటించే అత్యంత ప్రత్యేకమైన అతిథులకు ఇక్కడ బస ఏర్పాటు చేస్తారు. గతంలో చాలా మంది దేశాధ్యక్షులు, రాజకుటుంబ సభ్యులకు దీనిని విడిదిగా వాడారు. దౌత్యపరంగా ప్రాధాన్యమున్న భవనంగా దీనిని భావిస్తారు. ఇది కేవలం విలాసవంతమైన గెస్ట్‌హౌస్ మాత్రమే కాదు. అమెరికా ఆతిథ్యానికి చిహ్నంగా నిలిచింది. దాదాపు 70 వేల చదరపుటడుగుల్లో నాలుగు భవనాలు అనుసంధానమై ఉండటం దీని ప్రత్యేకత. ఇక్కడ మొత్తం 119 గదులు ఉన్నాయి. వీటిలో 14 బెడ్రూమ్‌లు, 35 బాత్ రూమ్‌లు, మూడు డైనింగ్ గదులున్నాయి. అత్యాధునిక బ్యూటీ సెలూన్ కూడా దీనిలో ఉంది. ఇక్కడి వచ్చిన అతిథులకు ఫైవ్‌స్టార్ ఆతిథ్యం ఇస్తారు. అమెరికా చరిత్రను తెలిపే పురాతన వస్తువులు, ఆర్ట్స్‌తో దీనిని అలంకరించారు. 1824లో ఈ భవనాలను నిర్మించారు. ప్రెస్టోన్ ఫ్రాన్సిస్ బ్లెయిర్ 1837లో కొనుగోలు చేశారు. ఆయన పేరును దీనికి పెట్టారు. రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత శ్వేతసౌధానికి అతిథుల తాకిడి గణనీయంగా పెరిగింది. చాలా దేశాధినేతలు, సైన్యాధినేతలు అక్కడే బస చేసేవారు. ఆ తర్వాత 1942లో అమెరికా ప్రభుత్వం ఈ హౌస్‌ను అద్దెకు తీసుకొంది. ఆ ఏడాది చివరి నాటికి 1.56లక్షల డాలర్లకు కొనుగోలు చేసింది. అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఆ దేశ డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసీ గబ్బర్డ్‌తో భేటీ అయ్యారు. వీరిద్దరూ పలు అంశాలపై చర్చించారు. డీఎన్ఐగా ఆమె నేడు పదవీ బాధ్యతలు చేపట్టడం విశేషం.

# బీసీ జాబితాలో ముస్లింలను చేరిస్తే ఊరుకోం

(మొదటి తరువాయి)

చేశారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే ధైర్యం కాంగ్రెస్‌కు లేదని దుయ్యబట్టారు. ఎన్నికలు నిర్వహించకపోతే ఆర్థిక సంఘం నిధులు రావని, నిధులు రావని తెలిసినా స్థానిక సంస్థల ఎన్నికలను ఎందుకు జాప్యం చేస్తున్నారని బండి సంజయ్ ప్రశ్నించారు. బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ? 'బీసీ జాబితాలో ముస్లింలను చేరిస్తే ఆమోదించే ప్రసక్తే లేదు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం. ఈ విషయం తెలిసి కూడా కేంద్రంపై నెట్టాలనుకోవడం మూర్ఖత్వం. బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు లేదని తేటతెల్లమైంది. బీసీల్లో ముస్లింలను చేర్చడంవల్ల బీసీలకు దక్కాల్సిన రిజర్వేషన్లు దక్కకుండా పోతాయి. కాంగ్రెస్ పార్టీ బీసీలకు మరింత అన్యాయం చేస్తోంది. ముస్లింలను బీసీల్లో కలిపితే హిందూ సమాజమంతా తిరగబడటం ఖాయం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పడం తథ్యం. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే బీసీ జాబితాలో నుండి ముస్లింలను తొలగించాల్సిందే. ఎన్నికల హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాల్సిందే' అని అన్నారు. 'ఇచ్చిన మాట తప్పుతూ బీసీలను నిండా ముంచుతున్న పార్టీ కాంగ్రెస్. బీసీలంతా కాంగ్రెస్ మోసాలను గుర్తించాలని కోరుతున్నా. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే దమ్ము కాంగ్రెస్‌కు లేదు. మార్చిలోపు స్థానిక ఎన్నికలు నిర్వహించకపోతే తెలంగాణకు నష్టమని తెలీదా?. 15వ గ్రాంట్స్ కమిషన్ నిధులు ఆగిపోతాయని తెలిసి కూడా జాప్యం చేస్తారా?. ఇప్పటికే రెండు దఫాలుగా నిధులు రాలేదు. 73, 74వ రాజ్యాంగ సవరణలను ఉల్లంఘిస్తున్నారు. స్థానిక సంస్థలకు ఐదేళ్లకోసారి తప్పనిసరిగా ఎన్నికలు నిర్వహించాలని రాజ్యాంగం చెబుతోంది. మీరు ఆమోదించిన రాజ్యాంగాన్ని మీరే అవమానిస్తారా. రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని తిరగడం కాదు.. రాజ్యాంగాన్ని అమలయ్యేలా చూడాలి. సర్పంచ్ లేకుంటే గ్రామ సభలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు జరిగేదెలా?. గ్రామాల్లో పూర్తిగా అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్నా పట్టించుకోరా?. ఓడిపోతామనే భయానికే స్థానిక ఎన్నికలు నిర్వహించడం లేదని బండి సంజయ్ పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ పాలనలో యువతను మత్తులో ముంచారు

(మొదటి తరువాయి)

కేటీఆర్, సంతోష్ కుమార్ లకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి భాగస్వాములుగా ఉన్నారని చెప్పారు. బీఆర్ ఎస్ హయాంలో సన్ బర్న్ పార్టీలో పేరుతో హైదరాబాద్ లో పాశ్చాత్య సంస్కృతిని తీసుకొచ్చిన చరిత్ర బీఆర్ ఎస్ నేతలదని విమర్శించారు. జన్వాడ ఫాం హౌ జ్ కేసులో డ్రగ్స్ ఇచ్చిన కేసులో పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి లిందని అనుమానాలు వ్యక్తం చేశారు. అన్నారు. ఫాంహౌజ్ లలో క్యాసినో, పేకాట, కోళ్ల పందేలు ఆడి స్తూ తెలంగాణ సమాజాన్ని జూదం వైపు మళ్లిస్తున్నారని అన్నారు. కేటార్ అండతోనే ఇలాంటి పనులు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ లో జరిగే అన్ని రకాల జూదాలకు కేటిఆరే నాయకుడు. బీఆర్ ఎష్ నేతలు ఏదో అవినీతిలో భాగస్వాములే అన్నారు. అందరిపైనా విచారణ జరిపి తెలంగాణ యువతను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.



# సాంకేతిక రంగంలో సత్తాచాటాలి

(మొదటి తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో మరో కొత్త మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించుకోవడం మనందరికీ గర్వకారణంగా ఉందని తెలిపారు. హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయి అని చెప్పారు. మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉందని అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ విస్తరణలో భాగంగా నూతన భవనాన్ని గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు మైక్రోసాఫ్ట్‌తో తమ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకున్నట్లు ప్రకటించారు. మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏళ్లు పూర్తి చేసుకుందని గుర్తుచేశారు. మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్, ఇంపాక్ట్ క్రియేట్ చేసిందని తెలిపారు. ఇది యువతకు మరింత సాధికారత కల్పిస్తుందని చెప్పడానికి తాను సంతోషిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తు ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దేనని ఉద్ఘాటించారు. ఈ భాగస్వామ్యంతో తెలంగాణ, మైక్రోసాఫ్ట్ 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను ప్రవేశపెట్టడంతో పాటు గవర్నెన్స్ అండ్ పబ్లిక్ సర్వీసెస్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించనుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ పెట్టుబడి తమ స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడంతోపాటు మెంటార్షిప్, ఏఐ టూల్స్, గ్లోబల్ నెట్‌వర్క్ యాక్సెస్‌ను చేస్తుందని అన్నారు. తమ ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్ ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ కేంద్రం ఏఐ నాలెడ్జ్ హబ్ సహా క్లౌడ్ ఆధారిత ఏఐ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుందన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ లీడర్ షిప్ టీమ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆవిష్కరణల పట్ల మీ నిబద్ధత మా తెలంగాణ రైజింగ్ విజన్‌కు తోడవుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# 19న బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

(మొదటి తరువాయి)

నిర్వహణ అధ్యక్షుడు కేటీఆర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ భేటీలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, పార్టీ నిర్మాణం, నిర్మాణాత్మక అంశాలపై చర్చించనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ వైఫల్యాలలపై చర్చించడంతో పాటు వాటిని ఎండగట్టేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించి.. ప్రజలను చైతన్యం చేసేందుకు అనుసరించాల్సిన విధానాలపై శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. కేసీఆర్ అధ్యక్షతన పార్టీ రాష్ట్ర కార్యవర్గం, జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ, ఎంపీలు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పోరేషన్ ఛైర్మన్లు, జిల్లా పరిషత్ ఛైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు.. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు హాజరవుతారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలమీద ప్రధానంగా చర్చ జరగనుంది. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు అనుగుణంగా పార్టీ శ్రేణులు చేపట్టవలసిన కార్యాచరణపై సమగ్ర చర్చ జరగనుంది. ప్రభుత్వం ఇచ్చిన హామీలను సాధించుకుంటూ, తమ హక్కులను తాము కాపాడుకునే దిశగా రాష్ట్ర ప్రజలను చైతన్యం చేసేందుకు పార్టీ నాయకత్వం అనుసరించాల్సిన వ్యూహాలు విధానాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. సమగ్ర చర్చ జరిపి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే కీలక సమావేశం కాబట్టి ఆహ్వానితులందరూ రావాలని కేటీఆర్ స్పష్టం చేశారు.

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

(మొదటి తరువాయి)

రాష్ట్రపతి పాలన దిశగా కేంద్రం నిర్ణయం తీసుకుంది. మైతేయి, కుకీ తెగల మధ్య జరుగుతున్న ఘర్షణల కారణంగా మణిపూర్ అట్టుడు కుతోంది. ఈ క్రమంలో సీఎం రాజీనామా చేశారు. మణిపూర్ అల్లర్ల సందర్భంగా సీఎం బీరేన్ సింగ్ ఒక వర్గానికి కొమ్ము కాస్తున్నారని, ఒక వర్గాన్ని కావాలనే రెచ్చగొట్టి అల్లర్లకు మద్ధతు ఇచ్చారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో సొంత పార్టీ నేతలే ఆయనపై విమర్శలకు దిగారు. అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తే విశ్వాస తీర్మానం పెట్టే అవకాశం ఉండటం.. సొంత పార్టీ నేతలు విప్ ధిక్కరించి వ్యతిరేకంగా ఓటు వేసే పరిస్థితులు ఉన్నందున.. పార్టీ అధిష్టానం సీఎం బీరేన్ సింగ్ తో రాజీనామా చేయించింది. మణిపూర్ లో మే 2023 నుంచి అల్లర్లు జరుగుతున్నాయి. వందల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. వేల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారు. అల్లర్లను నివారించడంలో విఫలమయ్యారనే విమర్శల నడుమ.. ఆదివారం (ఫిబ్రవరి 9 సీఎం రాజీనామా చేశారు. దీంతో తాజాగా రాష్ట్రపతి పాలన విధిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. మే 2023 నుంచి మణిపూర్?లో తీవ్రమైన హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. నవంబర్ 7న జిరిబామ్‌లోని జైరాన్ గ్రామంలో హ్మార్ తెగకు చెందిన ఒక మహిళ, ముగ్గురు పిల్లలను మైతేయి మిలిటెంట్లు హత్య చేయడంతో మణిపూర్?లో మరోసారి అల్లర్లు తీవ్రరూపం దాల్చాయి. దీనికి ప్రతీకారంగా నవంబర్ 11న మైతేయి వర్గంపై కుకీ తీవ్రవాదులు ఎటాక్ చేశారు. అప్పట్నుంచి మణిపూర్ రావణకాష్టంలా మండుతూనే ఉంది. ప్రభుత్వం అల్లర్లను అదుపు చేయడంలో విఫలమైందని సొంత పార్టీ నేతలే తిరుగుబాటుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో సీఎం బీరేన్ సింగ్ రాజీనామా చేయగా.. ఆ తర్వాత రాష్ట్రపతి పాలన విధిస్తూ తాజాగా కేంద్రం నిర్ణయం తీసుకుంది.

# పార్లమెంట్ ముందుకు కొత్త ఐటీ చట్టం

(మొదటి తరువాయి)


ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో ప్రకటించిన మేరకు బిల్లును తీసుకుని వచ్చారు. అయితే విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. బిల్లుకు నిరసనగా వాకౌట్ చేయడం గమనార్హం. అనంతరం కాసేపటికే లోక్‌సభ మార్చి 10కి వాయిదా పడింది. 1961లో రూపొందించిన ఆదాయపు పన్ను చట్టానికి, ఎన్నో సవరణలు జరిగాయి. దీంతో సంక్లిష్టంగా తయారైంది. పన్ను చెల్లింపుదార్లకు వ్యయాలూ పెరిగాయి. దీంతో ఈ చట్టాన్ని సమీక్షించి, సరళతరం చేస్తామని 2024 జులై బడ్జెట్‌లో ప్రభుత్వం పేర్కొంది. ఆ మేరకు ఇప్పుడు బిల్లును రూపొందించారు. ఈ చట్టాన్ని సమీక్షించడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి ఒక అంతర్గత కమిటీని ఏర్పాటు చేసింది. చట్ట సమీక్షకు 22 ప్రత్యేక సబ్ కమిటీలనూ ఏర్పాటు చేశారు. మొత్తం మీద కొత్త చట్టం సమీక్ష నిమిత్తం 6500 సలహాలను ఆదాయ పన్ను విభాగం అందుకుంది. వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకుని, కొత్త బిల్లు తీసుకొచ్చారు. మొన్నటి బడ్జెట్‌లో కూడా ఆదాయపు పన్న విషయంలో సరళీకరణ చేపట్టామని అన్నారు. అందుకు అనుగుణంగా కొట్ట ఐటి చట్టానికి ఇటీవలే కేబినేట్ ఆమోదించింది. దానికి చట్టబద్దత కల్పించేందుకు పార్లమెంటు ముందుకు తీసుకుని వచ్చారు.

# వినియోగదారుల విద్యుత్ సమస్యలపై సదస్సు

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 13 (తరంగాలు)**

మహబూబాబాద్ మండలంలోని విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించబడును ఓవర్ లోడ్ డి టి ఆర్. మరియు కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు. మరియు కేటగిరి మార్పు. సర్వీస్ రద్దు మొదలగు విద్యుత్ సమస్యలు పరిష్కరించబడును కావున వినియోగదారులు ఉదయం10:30 నుంచి మధ్యాహ్నం1:00 వరకు విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించబడును ఇట్టి కార్యక్రమంలో టిజీ ఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల చైర్ పర్సన్ శ్రీ. ఎన్ వి వేణుగోపాల చారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది . ఈ కార్యక్రమంలో శ్రీ రమేష్ ( మెంబర్ టెక్నికల్ ). శ్రీ చరణ్ దాసు. ( మెంబర్ ఫైనాన్స్ ). మరియు శ్రీ ఎం రామారావు. ( ఇండిపెండెంట్ నెంబర్ ) పాల్గొని మీయొక్క సమస్యలకు పరిష్కారం చూపబడును ఈ కార్యక్రమంలో విద్యుత్ వినియోగదారులు అధిక సంఖ్యలో పాల్గొని మీయొక్క సమస్యలను పరిష్కరించుకోగలరు

## ఉపేందర్ మాదిగ ఎంగేజ్మెంట్ కి హాజరైన ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి మాదిగ




**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 13(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పనకబండ గ్రామంలో గురువారం రోజు ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు(ఎం) మండల కన్వీనర్ పి భిక్షపతి మాదిగ కుమారుడు ఉపేందర్ మాదిగ ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్ర స్వామి మాదిగ,దండోరా బృందం, తదితరులు పాల్గొన్నారు.

## పందాల నవీన్ కుమార్ గౌడ్ కుమారుడి వివాహానికి హాజరైన మాజీ జడ్పీ చైర్మన్ ఎల్మినేటీ సందీప్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 13(తరంగాలు):**
నాగోల్ కల్యాణ లక్ష్మి గార్డెన్స్ లో పందాల నవీన్ కుమార్ గౌడ్ కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు ఎలిమినేటి సందీప్ రెడ్డి , ఆలేరు మాజీ శాసనసభ్యులు బుడిద బిక్షమయ్య గౌడ్ , మాజీ ఎంపీపీ సుధీర్ , మండల్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముత్తిరెడ్డిగూడెంలో దుర్గమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణం పనులను ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 13(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూరు మండలం ముత్తిరెడ్డి గూడెం గ్రామంలో దుర్గమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణ పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గురువారం రోజు కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా దుర్గమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ మదర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసారపు యాదగిరి గౌడ్ ,గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెరలను ఎస్టిలో చేర్చాలి,వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 13(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి సమీపంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పల్లపు బాలయ్య అధ్యక్షతన గుట్ట పట్టణ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పీట్ల మల్లేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్, లక్ష్మీనరసింహస్వామిని దర్శనం చేసుకుని, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వడ్డెర సంఘం జెండా ఆవిష్కరణ, వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాటు చేయుట గురించి వారితో చర్చించడం జరిగింది. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్న ఎన్నికల మేనిఫెస్టో పొందుపరిచిన విధంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. యాదగిరిగుట్ట సన్నిధిలో వడ్డెర సత్రానికి భూమిని కేటాయించాలని సత్రానికి సరిపడా నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. వడ్డెరను వెంటనే ఎస్టీల చేర్చాలి,వడ్డెర కార్పొరేషన్ తక్షణమే ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలో స్థానిక సంస్థ ఎన్నికలలో వడ్డెరలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించి సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి టికెట్లను వడ్డెరలకు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వడ్డెరలు ప్రమాదవశాస్తూ మరణిస్తే ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ బీమా ఎక్స్ గ్రేసియాను 20 లక్షలు ప్రకటించాలని,బండ క్వారీల పైన పూర్తి హక్కు వడ్డెరకు కల్పించి,ప్రభుత్వం అందించే పథకాలలో వడ్డెరలకు అధిక శాతం ప్రాధాన్యత ఇవ్వాలనీ, ప్రభుత్వం అందించే రేషన్ కార్డులు వడ్డెలకు అందరికి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దండుగుల మహేష్,జిల్లా గౌరవాధ్యక్షుడు దండ్ల వెంకటయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి సురేష్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పల్లపు తిరుపతి,జిల్లా ఉపాధ్యక్షులు బోదాస్ మహేష్, ఆలేరు నియోజకవర్గ అధ్యక్షుడు దండ్ల భానుచందర్,గుట్ట మండల అధ్యక్షుడు గండ్ల బాలనరసింహ, పట్టణ అధ్యక్షుడు ఆలకుంట శ్రీనివాస్, శివరాత్రి మహేష్, శివరాత్రి స్వామి,శివరాత్రి మల్లేష్,బోదాస్ దుర్గయ్య, శివరాత్రి శివ,పల్లపు మహేష్,బోదాస్ లింగయ్య, కొమ్మరాజుల వేములయ్య, కొమ్మరాజుల రాజు ఆమాట సైదులు, తదితరులు పాల్గొన్నారు.



# వంద పడకల హాస్పిటల్ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి

## -లెఫ్ట్ పార్టీల డిమాండ్..




**తొర్రూర్ ఫిబ్రవరి 13 తరంగాలు న్యూస్**
తొర్రూర్ డివిజన్ కేంద్రమైన తొర్రూరులో పేద బడుగు బలహీన వర్గాలకు అందుబాటులో ప్రభుత్వ వైద్యం కోసం మజ్జూరైన వంద పడకల ప్రభుత్వ హాస్పటల్ నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని సిపిఐ రాష్ట్ర నాయకులు సమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోకు డిమాండ్ చేశారు. తొర్రూరులోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన మూడు పార్టీల నాయకుల సమావేశం నేడు జరిగింది. ఈ సమావేశానికి హాజరైన నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో ప్రజలకు అవసరమైన డిమాండ్లను సాధించటం కోసం ఉద్యమం సాగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిపోయిన ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ముఖ్యమైన ప్రభుత్వ ఆస్పటల్ నిర్మాణాన్ని చేపట్టకపోవడం బాధ్యతారహిత్యమన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం 100 పడకల హాస్పిటల్ నిర్మాణాన్ని ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం మాటలతో కాలయాపన తప్ప ఆచరణలో అడుగు ముందుకు పడటం లేదని అన్నారు. తొర్రూరు ప్రాంతం పేరుతో సబ్ ట్రెజరీ ఆఫీస్ వేరే దగ్గర ఉందని దాన్ని తొర్రూరులో ఏర్పాటు చేయటంలో నేటి ప్రభుత్వం కూడా విఫలమైందని అన్నారు. తొర్రూరు పట్టణంలో డ్రైనేజీ పనుల పురోగతిలో సిసి రోడ్ల నిర్మాణాలు, తొర్రూరు పెద్ద చెరువు వద్ద నిలిచిపోయిన మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు రైతులకు అంతర్గత రోడ్ల సమస్య తీవ్రంగా ఉందని వాటిని గుర్తించి పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. పరిష్కారం కోసం దశల వారి ఆందోళనకు సిద్ధమైనట్టు వారు తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రజలు మా పోరాటంలో భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు హెూమ బిక్షపతి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న సిపిఎం మండల కార్యదర్శి ఎండి యాకుబ్, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, బానోతు లక్ష్మణ్, వెంకటేశ్వర్లు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు...

# ప్రేమ తరంగాలు

-చల్లగాలి నన్ను మెల్లగా స్పృశించినప్పుడు...
-నువ్వే గుర్తుకొస్తావు తెలుసా...
-ఆలోచనల విహంగ వీక్షణకై నీతో పాటు నేను ఒక తరంగాన్నవుతా...
- రెక్కలు లేని పక్షినై జ్ఞాపకాల సంద్రాలను అవలీలగా దాటుకుంటూ...
-తీరం లేని దూరాలను చేరుకుంటాను.
-నన్ను నేను మర్చిపోయి నీలో లీనం అవుతాను
-నీ జ్ఞాపకాలు నా హృదయ పందిరిని మాధవీ లతలయి అల్లుకునే లోపు...
-చీకటి పారదోలే వెలుతురులా...
-సంకెళ్లు తెంచుకున్న చేతుల్లా...
-మెల్ల మెల్లగా తీరుకుంటాను ఎందుకీ ...
-ఏమరపాటు అని నన్ను నేను తిట్టుకోవాలనిపిస్తుంది సున్నితంగా..
-చల్లగాలిలో పిల్ల గాలిలో నీటిలో నిప్పులో భూమిలో ఆకాశంలో -పంచభూతాల్లో నువ్వయినప్పుడు ...
-అండాంథం.. పిండాండం.. బ్రహ్మాండం.. మొత్తం నువ్వయి నిండినప్పుడు...
-నా పిల్ల చేష్టలు కాకపోతే......
-చల్లగాలివై తాకడమేంటి.
-ప్రేమ తరంగాలు అనంత విశ్వాన్ని ఆవహిస్తే...



**వంశీ గజవెల్లి**
9963678297

# నేటి సమాజంలో పత్రికల పాత్ర కీలకం



**- తరంగాలు దినపత్రిక నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి**

**తొర్రూర్,ఫిబ్రవరి 13, తరంగాలు:**
నేటి సమాజంలో పత్రికల పాత్ర కీలకమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం తరంగాలు దినపత్రిక యాజమాన్యం రూపొందించిన తరంగాలు జాతీయ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను రిపోర్టర్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ బాధ్యతలను,ప్రజా ప్రతినిధుల విధులను గుర్తు చేసేది పత్రికలేనన్నారు. నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ అనతి కాలంలోనే తరంగాలు దినపత్రిక ప్రజల మన్ననలు పొందుతున్నారు. తరంగాలు యాజమాన్యానికి, పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సివిఆర్ న్యూస్ రిపోర్టర్ గిరి కత్తుల శ్రీనివాస్, క్యూ న్యూస్ రిపోర్టర్ వేర్పుల మహేష్, బి ఆర్ కే న్యూస్ రిపోర్టర్ దురుసోజు వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మారెమ్మ తల్లికి బోనం సమర్పించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**ఉత్సవ కమిటీ సభ్యులకు 160 టీషర్టు అందజేత**





**రాయపర్తి,13ఫిబ్రవరి, తరంగాలు:**
మండలం మైలారం గ్రామంలో గురువారం దుర్గమ్మ తల్లి పండుగ-ఉత్సవాలలో భాగంగా ఉత్సవ కమిటీ సభ్యులు అయిన ముదిరాజ్ కులసంఘము సభ్యులకు 160 మందికి టీ షర్టు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మారెమ్మ తల్లికి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ముదిరాజ్ కుల సంఘ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# తాండ్ర కుమార్ మూడవ వర్ధంతి సభను విజయవంతం చేయాలి

**కేసముద్రం,ఫిబ్రవరి 13, (తరంగాలు)**
కేసముద్రం మండలం వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎం సిపిఐయు పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు,రాష్ట్ర కార్యదర్శి తాండ్ర కుమార్ 3వ వర్ధంతి సందర్భంగా 2025 ఫిబ్రవరి 14 నుండి 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా భూమి ,ఇండ్లు ,ఇండ్ల స్థలాలు -ప్రభుత్వ విధానాలు- మన కర్తవ్యం అనే అంశంపై జరుగు కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంసిపిఐయు పార్టీ మహబూబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ తాండ్ర కుమార్ తన స్వగ్రామం మియాపూర్ లో పటేల్,పట్వారి గిరికి వ్యతిరేకంగాప్రారంభమైన తన ఉద్యమ ప్రస్థానం దేశంలో,రాష్ట్రంలోఎం సిపిఐయు పార్టీని రాజకీయంగా,సైదాంతికంగా నిలబెట్టడంలో ఆయన కృషి ఎనలేనిదని ఆయన అన్నారు. హైదరాబాద్ మహానగరంలో పేదలకు ఇళ్ల స్థలాలు స్వాధీన పోరాటంలో అనేక నిర్బంధాలను,ప్రభుత్వ యంత్రాంగం యొక్క తప్పుడు కేసులను కర్కశమైన పోలీస్ ధమనకాండను ఎదుర్కొన్నారు. 42అక్రమ



కేసులు పెట్టబడ్డాయి. 4సార్లు జైలు జీవితం అర్థ రహస్య జీవితాన్ని గడిపారు. వీటితోపాటు రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఎదురుదాడులను ఎదుర్కొంటూనే కామ్రేడ్ తాండ్ర కుమార్ టేకు నరసింహ నగర్,పోగుల ఆగయ్య నగర్,స్టాలిన్ నగర్,ముజఫర్ అహ్మద్ నగర్,నడిగడ్డ తండా,సుభాష్ చంద్రబోస్ నగర్,ఓంకార్ నగర్,గోపాల్ రెడ్డి నగర్,భగత్ సింగ్ నగర్,దాదాపు 17 కాలనీలు ఏర్పాటు చేసి పోరాటాలు నడపడంలో మడమ తిప్పని ప్రజానాయకుడిగా పేరు పొందారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా,పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడిగాకార్మిక నేతగా బహుళ ప్రజా పోరాటలకు నాయకత్వం వహించారు. మొదటినుండి ఆయన అణగారిన ప్రజల పక్షాన ఉండి రాజకీయంగా,సైతాంతికంగా ప్రజలను చైతన్యం చేస్తూ వచ్చారు. అనారోగ్యానికి గురై లివర్ ,కిడ్నీ వ్యాధితో బాధపడుతూ 2022ఫిబ్రవరి 14న తుది శ్వాస విడిచారు. కావున14 -02-2025 ఉదయం 11 గంటలకు మియాపూర్ క్రాస్ రోడ్డు వద్ద గల కామ్రేడ్ తాండ్ర కుమార్ స్మారక స్థూపం నుండి టేకు నరసింహ నగర్ వరకు ప్రదర్శన నిర్వహించి తదనంతరం తాండ్ర కుమార్ విగ్రహావిష్కరణ చేసుకొనిసభ నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి ఎం సిపిఐయు పార్టీ జాతీయ కార్యదర్శి మద్ది కాయల అశోక్,రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి వివిధ వామపక్షాల నాయకులు హాజరవుతారని అన్ని వర్గాల ప్రజలుఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలనిఆయన కోరారు. ఈ కరపత్రం ఆవిష్కరణలో ఎం సి పి ఐ యు-ఏఐసీటియు నుండి బొల్లోజు రామ్మోహన్ చారి,బానోతు ఈసు, పుల్లన్న, దుగ్గిరాల వెంకన్న, ధరావత్ వీరన్న ,ఆంగోత్ లక్ష్మణ్,కృష్ణ,మురళి తదితరులు పాల్గొన్నారు.

# టైలరింగ్ కోర్స్ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేత



**గణపురం,ఫిబ్రవరి 13(తరంగాలు):**
మండలంలోని ధర్మారావు పేటలో సింగరేణి ఓపెన్ కాస్ట్ 3 ప్రభావిత ప్రాంతంలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో టైలరింగ్ కోర్స్ పూర్తి చేసిన మహిళలకు గురువారం సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సేవా కోఆర్డినేటర్ శ్రావణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ.. ఉచిత వృత్తి శిక్షణ కార్యక్రమాలు ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను అందుతాయని తెలిపారు. టైలరింగ్ కోర్స్‌లో సాధించిన నైపుణ్యాన్ని వృధా చేయకుండా, నిరంతరం అభ్యాసం చేసి ఆర్థికంగా స్వయం సమృద్ధిని సాధించాలని సూచించారు. సింగరేణి సేవా సమితి మహిళల సాధికారతకు ఉపాధి పరిమాణ కార్యక్రమాలు కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ కిషోర్,సేవా కోఆర్డినేటర్ ప్రవీణ్, టైలరింగ్ టీచర్ సుజాత, శిక్షణ పూర్తి చేసిన విద్యార్థినులు పాల్గొన్నారు.

## శ్రీ లింగమంతుల స్వామి జాతరలో పాల్గొన్న మురళి నాయక్



**కేసముద్రం, ఫిబ్రవరి 13, (తరంగాలు)**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో విలేజ్ కేసముద్రం లో యాదవుల కులదైవమైన శ్రీ లింగమంతుల స్వామి జాతర సందర్భంగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, టిపిసిసి ఓబిసి వైస్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ సంకేపెల్లి నారాయణ రెడ్డి,చిలువేరు సమ్మయ్య గౌడ్,కనుకుల రాంబాబు,కటం రామ్ రెడ్డి,మాసాడి శ్రీనివాస్,చిట్ల రవి,చిట్ల సంపత్,యాదవ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


## శివాలయంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి ప్రత్యేక పూజలు



**రాయపర్తి,13ఫిబ్రవరి,తరంగాలు:**
శివాలయంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం రాష్ట్ర మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండల కేంద్రంలోని శివాలయాన్ని పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురాతన శివాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ బందెల బాలరాజ్,మాజీ సర్పంచ్ గారె నర్సయ్య వినతి మేరకు అలయాన్ని సందర్శించి,కొన్ని అభివృద్ధి పనులు అయిన పెయింటింగ్ పనులు,వచ్చే మహా శివరాత్రి రోజు శివ కల్యాణం జరిపించి అన్న ప్రసన్నం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతాకుల మధుకర్ రెడ్డి,చందు రామ్,ఎండీ అక్బర్, చందు సతీష్,ఎండీ యూసఫ్,గారె నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## చదువే తలరాతను మారుస్తుంది

**-పదిలో ఫలితాలు సాధిస్తే బహుమతులు**
**-విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభుదయాల్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 13(తరంగాలు):**
చదువే తలరాతను మారుస్తుందని అంతేకాకుండా సమాజంలో మంచి గుర్తింపు కూడా వస్తుందని విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభుదయాల్ అన్నారు. రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రభు దయాల్ విద్యాభివృద్ధిలో విద్యార్థులు ఎలా రాణించాలో వివరించడం జరిగింది. రానున్న పదో తరగతి పరీక్షల సందర్భంగా మంచి ఫలితాలు సాధిస్తే స్కూల్ తరఫున ప్రత్యేక బహుమతులను అందించడం జరుగుతుందన్నారు. విద్యారంగంలో పదవ తరగతి ఫలితాలకు ప్రత్యేకత ఉంటుందని అందుకే ఇప్పటి నుంచే ప్రణాళికా బద్ధంగా చదువుతూ చక్కని ఫలితాలు సాధించేలా నిజాయితీగా శ్రమించాలని పేర్కొన్నారు. ఏ స్థాయి ఉద్యోగ ఎంపికలోనైనా మొదట పరిశీలించేది పదో తరగతి మెమోనేనని అందుకే చదువుపై దృష్టి సారించాలన్నారు. ఈసారి గ్రేడ్ల విధానం కాదని మార్కులే జాబితాలో వెల్లడవుతాయన్నారు. రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అత్యుత్తమ ఫలితాలు 95 శాతం పైగా మార్కులు సాధించే విద్యార్థులకు ప్రోత్సాహంగా పదివేలు నూతన వస్త్రాలను బహూకరిస్తానని ఆయన ప్రకటించారు. కేవలం చదువే తలరాతను మారుస్తూ సమాజంలో గుర్తింపునిస్తుందని అందుకే చక్కగా చదువుకుంటూ ప్రయోజకులుగా మారాలని విద్యార్థులకు డాక్టర్ ప్రభు దయాల్
సూచించారు.

# సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కోటగుళ్లలో పేరిణి నృత్యం చిత్రీకరణ





**గణపురం ఫిబ్రవరి 13 (తరంగాలు):**
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో పేరిణి నృత్యాలను చిత్రీకరించారు. తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ సహకారంతో గురువు పేరిణి సందీప్ ఆధ్వర్యంలో 20 మంది కళాకారులు డైరెక్టర్ శ్రవణ్ విక్టరీ ఏపూరి పర్యవేక్షణలో 50 నిమిషాల నిడివితో పేరిణి నృత్యాలను గురువారం చిత్రీకరించారు. ప్రభుత్వం ప్రత్యేకంగా కోట గుళ్లను ఎంపిక చేసి నూతన అంశాలను ప్రాతిపధికగా పేరిణి ప్రాముఖ్యతను భావితరాలకు అందించేలా ఈ కార్యక్రమానికి



శ్రీకారం చుట్టినట్లు పేరిణి నృత్యం గురువు సందీప్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా కాకతీయుల శిల్ప సంపదను పరిచయం చేసేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని సందీప్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణకు పేరిణి నృత్య బృందం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలి






**-జిల్లా కలెక్టర్,వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి**

**నల్గొండ ఆర్సి,ఫిబ్రవరి 13,తరంగాలు:**
వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ మరియు వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి చెప్పారు. నామినేషన్ ల ఉపసంహరణ అనంతరం గురువారం ఆమె ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, వారి ఏజెంట్లతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులు పాఠశాల సమయాలలో ప్రచారం చేయడం నిషిద్ధమని , అనుమతుల కోసం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గం పరిధిలో ఉండే ఆయా జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో అనుమతులు తీసుకోవచ్చని తెలిపారు. మొత్తం నియోజకవర్గానికి సంబంధించిన అనుమతులను నల్గొండ ఆర్ ఓ ద్వారా తీసుకోవచ్చని చెప్పారు. ముఖ్యంగా వాహనాలు,ర్యాలీలకు సంబంధించిన అనుమతులు ఆయా జిల్లాలలో తీసుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పోలింగ్ ఏజెంట్ల నియామకం, కౌంటింగ్ ఏజెంట్ల వివరాలు వెంటనే సమర్పించాలని, గుర్తింపు కార్డులకు ఫోటోలను వెంటనే ఇవ్వాలని అన్నారు. ఈ నెల 10న ప్రచురించిన ఓటరూ జాబితా ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల వివరాలను ఆమె అభ్యర్థులకు తెలియజేస్తూ 25797 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు .నల్గొండ సమీపంలోని ఆర్జాల భావి వద్ద ఉన్న గోదాంలో స్ట్రాంగ్ రూమ్ తో పాటు ,ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని అక్కడే ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గట్టి బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని, అభ్యర్థులు ర్యాలీలు, సమావేశాలకు తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని, అలాగే కాన్వాసింగ్ వెహికల్స్ కు సైతం ముందే అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఎన్నికల ఏజెంట్లను నియామకంలో ఎలాంటి నేరచరిత లేని వారిని ఎంపిక చేయాలని అన్నారు. అభ్యర్థుల వద్ద ఎలాంటి లైసెన్స్ ఆయుధాలు ఉన్న ముందే డిపాజిట్ చేయాలని, ఎన్నికల నిబంధనల ప్రకారం ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు లౌడ్ స్పీకర్ల కు అనుమతి ఉంటుందని ,కౌంటింగ్ సందర్భంగా మూడంచల భద్రత ఉంటుందని, సీసీటీవీ కెమెరాల నిఘాలో భద్రతను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ప్రజాప్రతినిధ్య చట్టం 127 ప్రకారం ప్రచురించే కరపత్రాలు, వాటి నియమ నిబంధనలు ,అలాగే మీడియా సర్టిఫికేషన్ కమిటీ ద్వారా తీసుకునే అనుమతులపై వివరించారు. ప్రతి అభ్యర్థి ఎన్నికల నియమాలని తూ.చా తప్పకుండా పాటించాలని, లేనట్లయితే ఎన్నికల నియమావళిని ఉల్లంఘన కింద చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా 25 టేబుళ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి అభ్యర్థి ఒక ఏజెంట్ ను ఒక టేబుల్ కు నియమించుకోవచ్చని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, వారి ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# మల్యాల ఉద్యానవన కేంద్రంలోనే హార్టికల్చర్ కళాశాల నిర్మాణం





-రానున్న స్థానిక ఎన్నికల్లో వీధుల్లో కూడా తిరగనివ్వకుండా ఓటుతో బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు.. ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్.

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 13 (తరంగాలు)**
నిన్న మహబూబాబాద్ మండలం, ఉమ్మడి మల్యాల గ్రామ పంచాయతీలో గల గ్రామాల వారీగా ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్యా మురళీ నాయక్,డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి,మల్యాలలోని ఉద్యానవన కేంద్రంలో నిర్మించే హార్టికల్చర్ కళాశాల స్థలాన్ని రైతులు, గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానుకోటలో హార్టికల్చర్ కళాశాల నిర్మాణంపై గత బి ఆర్ ఎస్ పాలకులు కుట్రలు చేస్తున్నారని, ఎవరు ఎన్ని అవాకులు చివాకులు చేసిన హార్టికల్చర్ కళాశాలను మల్యాల ఉద్యానవన కేంద్రంలోనే నిర్మించి తీరుతామని మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్య మురళి నాయక్ అన్నారుమల్యాల లో ఉద్యానవన యూనివర్సిటీకి, హార్టికల్చర్ కళాశాల స్థాపనకు భూ స్థలాన్ని కేటాయించిన జెన్నారెడ్డి కుటుంబీకులకు ప్రత్యేక ధన్యవాదాలు. 154 ఎకరాల మల్యాల ఉద్యానవనంలో కళాశాల స్థాపనకు 20 ఎకరాల భూమిని పరిశీలించారు ఎట్టి పరిస్థితుల్లో రానున్న ఆరు నెలల్లో నిధులు మంజూరు చేసి కళాశాలను నిర్మించి తీరుతా ఎమ్మెల్యే డా.మురళీ నాయక్హార్టికల్చర్ కళాశాలలో స్థానికులకు 60% రిజర్వేషన్ అందించేందుకు కృషి చేస్తామన్నారు మల్యాల ఉద్యానవన కళాశాల స్థాపనకు టిఆర్ఎస్ నాయకుల పోరాటం కేవలం స్థానిక సంస్థల్లో ఎన్నికల లబ్ధి కోసమే వారన్నారు.తమ అక్రమాలు బయటపడతాయనే ఉద్దేశంతోనే మాజీ ఎమ్మెల్యే బినామీలు మల్యాల ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారు.మాజీ ఎమ్మెల్యే కబ్జాల కుట్రలను ఒక్కొక్కటిగా బయటికి తీసి భూములను ప్రభుత్వానికి అప్పజెప్తాం.సర్వే నెంబర్ 551 లో 35 ఎకరాల ప్రభుత్వ భూమిని మెడికల్ కళాశాల నిర్మాణానికి కేటాయిస్తే, 70 ఎకరాలకు ట్రెంచ్ ఏర్పాటు చేసి 287 బై సర్వేలపై కుటుంబ వారసుల పేరు మీద అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించుకున్నాడు.రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే,ప్రతి గిరిజనుడు ఆరాధ్య దైవంగా భావించే సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించుకోవాలని, పిలుపునిచ్చారు .అనంతారం శివారులో ఉన్న ప్రభుత్వ భూమిలో సేవాలాల్ గుడిని నిర్మించకున్నా, తన భూమిలో గుడి నిర్మాణం చేశామంటూ మాజీ ఎమ్మెల్యే దొంగ సాక్షాధారాలు చూపుతున్నాడు.మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ కుట్రలను, భూకబ్జాలను ప్రజలు గమనిస్తున్నారు.రానున్న స్థానిక ఎన్నికల్లో వీధుల్లో కూడా తిరగనివ్వకుండా ఓటుతో బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే.ప్రతి గిరిజనుడు ఆరాధ్య దైవంగా భావించే సేవాలాల్ జయంతిని ప్రతి గిరిజనుడు ఘనంగా నిర్వహించుకోవాలని, మానుకోట పట్టణంలో నిర్వహించే సేవాలాల్ శోభాయాత్రలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు మిట్టకంటి రామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఉమా మురళి నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు జన్నారెడ్డి మురళీధర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి



**రాయపర్తి,13ఫిబ్రవరి,తరంగాలు:**
వివాహ వేడుకలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు.గురువారం రాయపర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కసరబోయిన కుమార్ కుమారుడు నాగరాజు సౌజన్య ల వివాహ వేడుకలో మాజీ మంత్రి,బిఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ నాయకులు,స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి స్వర్ణను కలిసిన కాంగ్రెస్ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు,ఏఎంసి చైర్మన్



**వర్ధన్నపేట,13ఫిబ్రవరి,తరంగాలు:**
కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణను నూతనంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులుగా నియమితులైన తూల్ల రవి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్ లు కలిశారు. గురువారం హనుమకొండలోని ఎర్రబెల్లి స్వర్ణ నివాసంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులుగా నియమితులైన తూల్ల రవి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్ లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా స్వర్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేయాలని సూచించారు.

# 50 కుటుంబాలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ





-దుర్గమ్మ తల్లి ఆలయంలో చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పూజలు

**రాయపర్తి,13ఫిబ్రవరి,తరంగాలు:**
50 నిరుపేద కుటుంబాలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి దుప్పట్లు పంపిణీ చేశారు.గురువారం రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండలంలోని జేతురాం తండా గ్రామ



పంచాయతీ పరిధిలోని రావుల తండాలో దుర్గమ్మ తల్లి ఆలయాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయానికి పెయింటిగ్ పనులను తన స్వంత నిధులతో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు బందెల బాలరాజ్,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతాకుల మధుకర్ రెడ్డి,గారే నర్సయ్య,చందు రామ్,ఎండీ అక్బర్,చందు సతీష్,ఎండీ యూసఫ్, తండా నాయకులు మన్సుర్,జాటోత్ అనిల్, నేతావత్ శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంగ్ల భాషా దినోత్సవం



**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 13,(తరంగాలు):**
సరోజినీ నాయుడు జన్మ దినోత్చవాన్ని పురస్కరించుకుని, తెలంగాణ విద్యా శాఖ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక కూనూరు పాఠశాలలో ఆంగ్ల భాషా దినోత్సవాన్ని ఉపాధ్యాయులు రమేష్ బాబు,రాంబాబు లు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు స్టోరీ టెల్లింగ్, ఎస్సే,క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చేయూత


-బియ్యం,నూనె అందజేసిన చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి,13ఫిబ్రవరి,తరంగాలు:**
నిరుపేద కుటుంబాలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి చేయూతనందించారు. గురువారం రాయపర్తి మండలం మైలారం గ్రామంలో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న జిల్లా రాజు, రాజకుమార్ కుటుంబాలకు పండుగ వేల 50 కేజీల బియ్యం,ఆయిల్ క్యాన్లను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో




ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు లేతాకుల మధుకర్ రెడ్డి,కోలా సంపత్, సాయి కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా వల్లభు వెంకటేశ్వర్లు



**కేసముద్రం,ఫిబ్రవరి 13, (తరంగాలు)**
మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా కేసముద్రం పట్టణానికి చెందిన వల్లభు వెంకటేశ్వర్లును ఎన్నుకున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రకటించారు. గత కొన్ని సంవత్సరాల నుంచి బీజేపీ, అనుబంధ సంస్థలలో పనిచేసిన ఆయన సుదీర్ఘ అనుభవంతో పార్టీని బలోపేతం చేసినందుకు గాను వెంకటేశ్వర్లును నియమించినట్లు తెలిపారు.

## సంస్కృతి,సంప్రదాయాలు అనుబంధానికి నిదర్శనం

### బోనమెత్తిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి





**రాయపర్తి,13ఫిబ్రవరి, తరంగాలు:** సంస్కృతి, సంప్రదాయాలు మన అనుబంధానికి నిదర్శనమని, ప్రజల ఐక్యతకు,సమాజ శ్రేయస్సుకు బోనాల ఉత్సవాలు ఎంతో కీలకమని పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు.తెలిపారు.గురువారం రాయపర్తి మండలంలోని మైలారం గ్రామంలో నిర్వహించిన మారమ్మ తల్లి పండుగలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి పాల్గొని బోనం ఎత్తారు.ఈ సందర్భంగా వారు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని,అమ్మవారి ఆశీస్సులు అందాలని వారు ప్రార్థించారు.గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను గుర్తించి,వాటిని పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు.భక్తుల నడుమ ఎమ్మెల్యే పాల్గొనడంతో గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.గ్రామస్థులు, మహిళలు వారికి సాదర స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ ప్రజాప్రతినిధులు,పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు,భక్తులు,గ్రామ ప్రజలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యాపారులు సిండికేట్ తోనే మిర్చి రేటు తగ్గించారు




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో 13 (తరంగాలు)** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న మాట్లాడుతూ లక్షలాది రూపాయల పెట్టుబడులు పెట్టిన రైతులు పండించన మిర్చి పంటకు గిట్టుబాటు ధర లేక అప్పుల పాలవుతున్నారని, వ్యాపార వర్గం అధిక లాభాల కోసం సిండికేట్ గా ఏర్పడి కష్టపడ్డ రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు. లక్షల రూపాయల పెట్టుబడులతో కుటుంబం రాత్రి పగలు తేడా లేకుండా శ్రమతో పంటలు పండిస్తే ప్రభుత్వం పట్టించుకోవటం లేదన్నారు. మిర్చి క్వింటాకు 23 వేలు ఉండగా నేడు 12 వేల వరకు ఎలా తగ్గిందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు పండించిన పంటలకు బోనస్ ఇస్తారని ఇచ్చిన హామీ మిర్చి రైతుల విషయంలో ఎందుకు అమలు చేయలేదునీ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం గిట్టుబాటు ధరల చట్టాలు చేసి అంతర్జాతీయ చాలా డిమాండ్ ఉన్న మిర్చికి ధరలు 35000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డులలో ఆ శాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఆరు ఏడు వందలు నష్టపోతున్నారని దిన్ని గ్రహించి రైతులు ఉద్యమించాలని అన్నారు. రైతాంగం ఐక్యమై గిట్టుబాటు ధరకు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఐ ఎంల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి,జిల్లా నాయకులు పూనెం ప్రభాకర్,ముల్కూరు జగ్గన్న,ముంజంపల్లి వీరన్న, బిళ్ళ కంటి సూర్యం, కేసముద్రం సంయుక్త మండల కార్యదర్శి పైండ్ల యాకయ్య తదితరులు పాల్గొన్నారు...

## యాదాద్రి భువనగిరి జిల్లా స్కూల్ గేమ్స్ నూతన కార్యదర్శిగా దశరథ రెడ్డి నియామకం



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 13(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ చేతుల మీదుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చందుపట్లలో పీడీగా విధులు నిర్వహిస్తున్న కందడి దశరథ రెడ్డికి యాదాద్రి భువనగిరి జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య కార్యదర్శిగా(2025-2027 రెండు సంవత్సరాల కాలానికి) నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న పిడీలు మరియు పిఈటిలు పాల్గొనడం జరిగింది.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు






### -వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 13,(తరంగాలు):** అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు.గురువారం జాఫర్గడ్ మండలం ఉప్పుగల్లు శివారులోని ఆకేరు పరివాహక ప్రాంతంలో అక్రమ ఇసుక ర్యాంపులను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పరిశీలించారు.అనంతరం సిపి మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. కమిషనరేట్ వ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణా పై పోలీస్ శాఖ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా కట్టడికి 100 కి డయల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పోలీసుల పటిష్టమైన నిఘా ఉంటుందని అదేవిధంగా చెక్ పోస్టులు పెడతామని ఆయన తెలిపారు.ఆయన వెంట వర్ధన్నపేట ఏసిపి అంబటి నరసయ్య, సిఐ కొమ్మూరి శ్రీనివాసరావు, జాఫర్గడ్ ఎస్సై రామ్ చరణ్,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు









**హనుమకొండ, 13ఫిబ్రవరి, తరంగాలు :** హనుమకొండ సుబేదారీ అసుంత భవన్ లో 55వ డివిజన్ భీమారం కి చెందిన మంజల మౌనిక - కార్తీక్ వివాహ మహోత్సవంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. హనుమకొండ భీమారం ఎం.వి.ఆర్ గార్డెన్ నందు రిటైర్డ్ ఎస్.ఈ రవీందర్ కుమార్తె నిశ్చితార్థ కార్యక్రమం లోని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఎల్కతుర్తి అనంతసాగర్ క్రాస్ రోడ్డు లోని ఎస్.ఎం.ఆర్ గార్డెన్స్ నందు ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి అక్క కుమారుడు సతీష్ - నవ్య ల వివాహ మహోత్సవంలో ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ప్రజా రాష్ట్ర, మండల, గ్రామ స్థాయి నాయకులు, ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

